ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 20 జనవరి , 2025 | పేజీలు :06


# సజావుగా సాగిన సమన్వయ సమావేశం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలపై నిజామాబాద్ జిల్లాకేంద్రంలో ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జుక్కతల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరై పలు సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వానికి కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలి

※ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డులు జారీ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, వ్యవసాయ ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుండి ఆదివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికి కార్డు లేని వారు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులందరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేస్తారని వివరించారు. ఈ అంశాలపై ఎలాంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు అందరికి అందజేస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఆర్జీలు ఇవ్వాలని అధికారులు సర్వే చేసి అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వివరించారు. ఇది కూడా నిరంతరం ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

**కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం:**

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలో చర్చిస్తామని, దరఖాస్తు చేసుకోని వారికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డివో శేషాద్రి, సిపిఓ శ్రీనివాస చారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎస్‌డిసి రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, ఏడి మైన్స్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు..
# 'అయితే మాకేంటి'?

※ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు

※ ఇసుక మాఫియా అండదండలు

**ప్రజాపక్షం / మల్లాపూర్:** ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా పకడ్బంధీ చర్యలు చేపడుతున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలను మండల స్థాయి అధికారులు ఆచరించకుండా పర్మిషన్ల పేరుతో అక్రమ ఇసుక మాఫీయాకు ప్రోత్సాహం అందిస్తు కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు. ఇటివలే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసినా మండలంలోని సాతారం గ్రామ పెద్దవాగులో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రీచ్ ఏర్పాటు చేయగా, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమయాన్ని నిర్ణయించి పర్మిషన్ ఇస్తున్నప్పటికి రాత్రివేళలో అధికారులు ఆదేశాలు పట్టనట్లు భారీ మొత్తంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. అదే విధంగా గోదావరి తీర ప్రాంతాలైన పాతదామరా జుపల్లి సంగెం శ్రీరాంపూర్, మొగిలిపేట, గ్రామాలని ఆనుకుని ఉన్న గోదావరిలో పగలు రాత్రి అనే తేడా లేకుండా భారీ మొత్తంలో ఇసుక దందా కొనసాగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అంతేకాకుండా రీచ్ నుండి ఇసుక తరలిస్తున్నట్లు పర్మిషన్ తీసుకుని గోదావరి నుండి యధేచ్ఛగా ఇసుకను కొల్లగొడుతూ తాము పర్మిషన్లు తీసుకున్న మాకు అడ్డు ఎవరంటూ ఇసుక దందాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నారు. ఇసుక రీచ్ నుండి ఇసుక తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికి కొందరు అధికారులు ప్రోత్సాహం అందిస్తుండడంతో పర్మిషన్లు ఒక చోట ఇసుక తరలింపు మరోచోట జోరుగా కొనసాగుతుంది. ఏకంగా జిల్లా కలెక్టరే ఇసుకరీచ్‌ను పరిశీలించి అడ్డుకట్ట వేయాలని కరాఖండిగా చెప్పినప్పటికి ఆయన ఆదేశాలకే భరోసా లేకుంటే సామాన్యులు పిర్యాదు చేస్తే అంతే సంగతి అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు పర్మిషన్లు ఇవ్వడమే కాకుండా అనుమతి లేకుండా నడుస్తున్న ఇసుక రవాణాపై కూడా కొంచెం దృష్టిసారించాలని, పర్మిషన్లు తీసుకుని నష్టపోతున్న వాహనచోదకులు కోరుతున్నారు. ఏమైనా కలెక్టర్ ఆదేశాలు అధికారులు పెడచెవిన పెట్టకుండా అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సర్వేను పరిశీలించిన కలెక్టర్..
# ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,ఆత్మీయభరోసా.కొత్తరేషన్ కార్డులు ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో సర్వే ఎలా కొనసాగుతుందని రాజన్నసిరిసిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఆదివారం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేను నిర్వహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ అధికారుల తీరును పర్యవేక్షించారు.ఇంటింటా తిరుగుతూ అర్హులైన వారి జాబితాను తయారు చేయాలని ఆదేశించారు.ప్రజలు ఇచ్చిన దరఖాస్తును పరిశీలించి అడిగి ఖచ్చితమైన వివరాలు తెలుసుకోవాలని సిరిసిల్లా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా సూచనలు చేశారు.ఆయన వెంట రెవిన్యూ అధికారులు ఎంఆర్‌వో రాంచంద్రం,మండల అభివృద్ధి అధికారి గుండోజు సత్తయ్య, పంచాయితీ కార్యదర్శి,ఆర్ఐలు వెంట ఉన్నారు.



# భరోసా సెంటర్ ద్వారా మహిళలు, బాలికలకు శిక్షణ

**కమిషనరేట్ కార్యాలయంలో భరోసా సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి**



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** భరోసా సెంటర్ ద్వారా మహిళలకు బాలికలకు రక్షణ అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం న గరంలో భరోసా సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు రక్షణతో పాటు న్యాయం లభిస్తుందన్నారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా సేవలుంటాయన్నారు. మహిళలు ఈ సెంటర్ సేవలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి రూ.2.10 కోట్లు వెచ్చించటం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా బిసి, ఎస్‌సి,ఎస్‌టి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైనా పోక్సో కేసులు అన్నింటికి కౌన్సిలింగ్ ఇప్పించి వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. బాధిత మహిళలకు నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. ఆర్థికంగా వెనుకడిన బాధిత మహిళలకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పోక్సో నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానాలు విధిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బాలికలకు ఎప్పుడు లేనంత విధంగా భద్రత కల్పిస్తూ వారి సహాయం కోసం భరోసా సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ భరోసా సెంటర్‌లో ప్రొఫెషనల్ స్టాఫ్ 216 మ ంది పోలీస్‌స్టాఫ్ 29, క్లినికల్ ఫీడ్‌బ్యాక్ కాల్ సెంటర్‌లో 2 భరోసా పిఎంయు స్టాఫ్ 7 మెంబర్స్ ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 6910 పోక్సో కేసులు నమోదుయ్యాయని, 1770 రేప్ కేసులు నమోదయ్యాయని, గృహ నిర్బంధ కేసులు మరి ఇతర కేసులు 11663 నమోదయ్యాయన్నారు. ఇప్పటివరకు 290 మంది శిక్ష విధించటం జరిగిందని 4516 మంది బాధితులు నష్టపరిహారం కోసం వినతులు 2411 మందికి ఏడు కోట్ల 32 లక్షల 87 వేలు బాధితులకు నష్టపరిహారం అందించామని రాష్ట్ర మొత్తంలో 28 భరోసా సెంటర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# ఐక్య పోరాటాలతోనే కనీస వేతన మద్దతు ధర సాధ్యం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కార్మిక కర్షక ఐక్య పోరాటాల ద్వారానే కనీస వేతన మద్దతు ధరలను సాధిద్దామని సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సు తీర్మానించింది. ఆదివారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి దినోత్సవం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ అధ్యక్షతన జరిగింది. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిలుకూరి వాసుదేవారెడ్డి మాట్లాడుతూ 1982 జనవరి 19 సాధారణ సమ్మె సాధించిన అతి గొప్ప విజయం కార్మికుల, కర్షకులు ఐక్యత అని చెప్పవచ్చు అన్నారు. ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు ఒక ప్రకటనను విడుదల చేస్తూ "కార్మిక వర్గం రైతులకు కనీస మద్దతు ధరలు కావాలని, వ్యవసాయ కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని, ఆహార ధాన్యాలను, ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తుండగా తెలుసుకుని సంతోషిస్తున్నాం" ఈ విజ్ఞప్తిపై డెమొక్రటిక్ సోషలిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), ఫార్వర్డ్ బ్లాక్, సిపిఐ,



జనతా, బిజెపి, సిపిఐయం, లోక్‌దళ్, జనతాదల్ పార్టీలు సంతకాలు చేశాయన్నారు. ఈ సమ్మెకు 13 యువజన, విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికుల అత్యవసర సమస్యలతో కార్మిక వర్గం తమ డిమాండ్లను జోడించడం ద్వారా పెట్టుబడిదారులు, భూస్వాముల పాలనలో అతి నికృష్ట పరిస్థితులలో ఉంటున్న ప్రజలను ఐక్యం చేయడానికి కార్మిక యూనియన్లు చొరవ తీసుకున్నాయని, నాటి సాధారణ సమ్మె సందర్భంలో ప్రభుత్వాలు తీసుకున్న అణిచివేత, దాడుల సందర్భంగా 10 మంది అమరులయ్యారన్నారు. ఇది ప్రజల్లో కోపాజ్ఞలను రేకెత్తించిందని, కార్మికులు, గ్రామీణ శ్రామికుల మధ్య ఐక్యత పటిష్టమయ్యేందుకు దారితీసిందని తెలిపారు. చనిపోయిన వారిలో పేద వ్యవసాయ కార్మికులున్నారని, వీరంతా వీధుల్లోకి వచ్చి శ్రామిక వర్గంతో కలిసి పోరాటం ద్వారా అనేక హక్కులు వచ్చాయని, దీన్ని కొనసాగించాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఈ సాధారణ సమ్మెకు ముందే తమిళనాడులో ఉన్న ఆలిండియా అన్నా డిఎంకె ప్రభుత్వం వేలాది మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు. సమ్మె రోజున నాగపట్నం జిల్లాలో ముగ్గురు వ్యవసాయ కార్మికులను చంపారని, ఇతర రాష్ట్రాల్లోనూ పోరాడుతున్న ప్రజలపై ప్రభుత్వాలు విషమదాడులు చేశాయన్నారు. ఈ దాడులు, ఐక్యపోరాటాల పర్యవసానంగా తమిళనాడులో సిఐటియు యూనియన్లు ప్రతి కార్మికుడి నుంచి ఒక రూపాయి చొప్పున చందాలను సేకరించి అమరులైన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశాయన్నారు. వారి జ్ఞాపకార్థం తిరుమజ్ఞానంలో ఒక జ్ఞాపక చిహ్నాన్ని (మార్టియర్ కాలం) నిర్మించాయన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్ధ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, సిఐటియు నాయకులు కాంపల్లి పోచయ్య, రాజమణి, కవ్వంపల్లి రవి తదితరులున్నారు.

## బిజెపి కౌన్సిల్ మెంబర్‌గా గుండేటి శివశంకర్

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండేటి శివ శంకర్ బిజెపి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను సన్మానించారు. రాబోయే రోజుల్లో బిజెపి బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరుతూ ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కరీంనగర్ ఎంపి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమరసింహారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాలీబాల్ పోల్స్ నెట్, బాల్స్ వితరణ



ప్రజాపక్షం/రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు కావాల్సిన వాలీబాల్ నెట్, బాల్స్‌ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరుశరాం గౌడ్ క్రీడాకారులకు ఆదివారం మండల కేంద్రంలో స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజశేఖర్, దిలీప్ కుమార్, శివ, రమేష్, మునీందర్, సిరికొండ సాయి తేజ, సతీష్, దేశరాజ్‌పల్లి గ్రామ క్రీడాకారులు మధు, అజయ్, ప్రవీణ్, శివ తదితరులున్నారు.

## మందకృష్ణ మాదిగ జోలికి వస్తే ఊరుకోం...



ప్రజాపక్షం/మంథని:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ హెచ్చరించారు. ఈ మేరకు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంథని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు మాదిగలకు ఉందని, 30ఏండ్లుగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే మాలలు అడ్డు పడుతున్నారని వారు అన్నారు. మందకృష్ణ మాదిగను బెదిరింపులకు గురి చేసిన పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎమ్మెస్పీ నాయకులు అగ్గిమల్ల కొమురయ్య, ఎమ్మార్పీఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య, మంథని కళాకారుల డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి నాగరాజు, రామగుల్ల రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.ఆదివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో అన్ని వార్డు ఆఫీసర్లు మరియు ఆఫీస్ సిబ్బందితో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు స్కీమ్స్ ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా మరియు రేషన్ కార్డులు లబ్దిదారులకు అందజేయనున్న నేపథ్యంలో పెద్దపల్లి మున్సిపల్ సిబ్బంది గత వారం రోజుల నుండి వచ్చిన నివేదికల ప్రకారం సర్వే నిర్వహించడం జరిగిందని, సమగ్ర సర్వే ద్వారా 884 మరియు మీ సేవల ద్వార 1675 అప్లికేషన్ దరఖాస్తులు కూడ రావడం జరిగిందని, ఈ నివేదికలను వార్డుల వారిగా వార్డు సభ నిర్వహించి ప్రజల సమక్షంలో వారి ముందు ఉంచడం జరుగుతుందని, అందులో అప్లికేషన్ చేసుకున్న వారి పేర్లు వార్డు సభలో రానట్లయితే ఆందోళన చెందవల్సిన అవసరం లేదని వారు వార్డు సభలో మున్సిపల్ సిబ్బందికి గాని మున్సి



పల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని ,అక్కడ దరఖాస్తులు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఎవరి మాటలు నమ్మవద్దని అన్నారు వార్డు సభలు ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వార్డు సభలు ఈనెల 21 న ఉదయం వార్డులు 1,7,13,19,25,31మధ్యాహ్నం 2,8,14,20,26,32తేదీ 22 ఉదయం వార్డులు 3,9,15,21,27,33మధ్యాహ్నం4,10,16, 22,28, 34 తేదీ 23 ఉదయం వార్డులు 5,11,17, 23,29, 35 మధ్యాహ్నం6,12,18,24,30,36 జరుగుతాయని ఇందులో లబ్దిదారుల పేర్లు రానట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపల్ మేనేజర్లు శివప్రసాద్,అలీం,ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, అకౌంటెంట్ నాగవేణి వార్డు ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మృతి



ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి : గత రెండు దశాబ్దాలుగా బిఆర్ఎస్ పార్టీకి సేవలందించిన మైనార్టీ నాయకులు సయ్యద్ జాకీర్ హుస్సేన్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన సయ్యద్ జాకీర్ హుస్సేన్ గత రెండు దశాబ్దాలుగా బిఆర్ఎస్ పార్టీలో మండల అధ్యక్షుడిగా, మండల కో ఆప్షన్ మెంబర్ గా పలు సేవలందించారు. ఆయన మరణం పట్ల పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ లు ఎండీ ఫహీం , సయ్యద్ నిషూర్ అంజుమ్ జావిద్,కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, డాక్టర్ అజీజ్, మాజీ కౌన్సిలర్ తబ్రేజ్ ఖాన్ పలువురు బిఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : స్థానిక పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి లో గల పెద్దపల్లి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ (జెండా పండుగ)వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బారి , ప్రధాన కార్యదర్శి సోమిపెట్టి తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ అజయ్ ,జాయింట్ సెక్రటరీ ఎండీ జహంగీర్ , క్యాషియర్ ఎండీ అఫ్జల్ , తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు సంఘ లారీ యమానులు పెద్ద ఎత్తున పాల్గొని లారీ యాజమానుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు మరియు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# సామాజిక సేవలో ముందుండాలి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : చిన్ననాటి స్నేహం చిరకాలం ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో 1981/82 సంవత్సరం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తన 10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో గల విజయ ఏసీ గార్డెన్ లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులు, గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్లాస్ మేట్స్ స్నేహం కలకాలం గుర్తుంటుందని అన్ని బంధాల కంటే స్నేహ బంధం కమ్మనైనదని తీయనైనదని, కల్మషం లేని గొప్పదన్నారు. శ్రీకృష్ణుడు, కుచేలుడు వలె ఎవరు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ స్నేహితులను మర్చిపోరాదని అన్నారు. ఈ సిద్ధాంతాన్నే తాను అనుసరిస్తున్నానని, తాను ఈ స్థాయిలో ఉండటానికి స్నేహితులు కూడా ఒక కారణమన్నారు. స్నేహితులకు ఆపదలో సాయం అందించేవారు నిజమైన స్నేహితులని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో ముందు ఉండాలన్నారు. ఇందుకు తన వంతు సహకారం ఉంటుందని విజయరమణ రావు పేర్కొన్నారు. కాలేజీలో చదివినప్పటి గత స్మృతులను తోటి విద్యార్థులతో కలిసి విజయరమణ రావు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్,10 తరగతి బ్యాచ్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఘన సన్మానం



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలు ఎదిగిన స్నేహితుడికి ఉద్యోగ విరమణ అనంతరం పూర్వ స్నేహితులు ఘనంగా సన్మానించారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఏలువాక ఉమామహేశ్వర్ పెద్దపెల్లిలో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి ఎస్బిఐ బ్యాంకులో మేనేజర్ గా ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పెద్ద పెల్లికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నార్ల ప్రకాష్, రవి సుధాకర్, బత్తుల రమేష్, సురేందర్, శానవాస్, అమర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ కల్పించాలి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఆదివారం హిమాయత్ నగర్, ఏఐటియూసి భవన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటియూసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల రూ.ల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రమాద భీమా 10లక్షలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. దేవస్థానం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 ఇచ్చి, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. సివిల్ సప్లై కార్మికులకు పెరిగిన వేతనాల జీవో ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేటి నుండి ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఈనెల 20 నుండి 24 వరకు పెద్దపల్లి టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం ఆవరంలో రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు టివిఏసి జెఏసి జిల్లా చైర్మన్ మల్లోరి కిషన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, ఎం.ఎల్లయ్య, కో కన్వీనర్ కాంపెల్లి రఘు, జడల సత్యం, కోశాధికారి దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టీజన్లను వెంటనే కన్వర్షన్ చేయాలని ఆతరువాత జెఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలకు జిల్లా నుండి ఆర్టీజన్ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిలే దీక్షలకు జిల్లాలోని విద్యుత్ అధిక్రారుల, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు.

## 'నేడు' ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** కలెక్టరేట్‌లో సోమవారం (20.01. 2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన కౌశిక హరి

**ప్రజాపక్షం/రామగుండం :** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రామగుండం ప్రాంత కార్మిక నేత కౌశిక హరి తన కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం కలిశారు. హైదరాబాద్‌లోని కెటీఆర్ నివాసానికి వెళ్లి తన కుమార్తె వివాహానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు హరి తెలిపారు. హరితోపాటు ఆయన భార్య రామగుండం నగరపాలక 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత, కుమారుడు భరత్, కుటుంబసభ్యులు కెటీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## కుటుంబ క్షేమం కోసం 'హెల్మెట్' తప్పనిసరి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కొత్తబస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా, కొత్త చెరువు, చంద్రంపేట, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, పట్టణ ప్రజలతో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తన వంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం ఉందని, ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలు నడపడం ఒక హీరోయిజంగా భావించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాపిక్ నియమాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, వీర ప్రసాద్, ఆర్ఐ రమేష్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తాం



**ప్రజాపక్షం / సుల్తానాబాద్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నుండి సర్పంచ్ , ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకొని విజయం సాధిస్తామని సుల్తానాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు, ఆదివారం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి సుల్తానాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో వీక్షించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో భాగంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని అన్నారు. అలాగే పెద్ద మొత్తంలో క్రియాశీలక సభ్యత్వం జరిగిందన్నారు, సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని అందరిని కలుపుకుని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు.మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి , కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, పెరక రమేష్,మెండే శంకరయ్య, నర్సింగజు రమేష్, కొమ్మిడ్డి కుమార్ రెడ్డి, వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్, రామ్ రెడ్డి, పొన్నం మనికాంత్, కుమార్, బాలకృష్ణ, దాసరి వెంకటేష్, రాజు, పోలం వేణు వెంకటేష్, మనోహర్, ముత్యాల రాజు, దశరతం, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జోన్ పోలీసు క్రీడాకారుల ఎంపిక పోటీలు




**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో పాల్గొనేందుకు కాళేశ్వరం జోన్ పరిధిలో క్రీడాకారులను ఎంపిక చేసే పోటీలను గోదావరిఖనిలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో రామగుండం కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు ఆదివారం ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. అథ్లెటిక్స్‌తోపాటు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాట్మింటన్, ఖోఖో, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్ వంటి పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్‌రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. తాటి చెట్టు మీద నుంచి పడ్డ గీతకార్మికుడు వడ్లకొండ నారాయణ మరియు ప్రమాదంలో గాయపడిన కూచన కనుకయ్య పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇటీవల మిడివెల్లి శంకర్, కోల కవిత, జూలేఖ బేగం, భూత గడ్డల మల్లయ్య లు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాటికొండ శంకర్, చిందం తిరుపతి,ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి అండగా నిలిచిన మిత్రులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం మండలం యైటింక్లయిన్‌కాలనీకి చెందిన హసీనా భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించారు. హసీనా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న ఆమె చిన్ననాటి స్నేహితులు రూ.30 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. ఇందులో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది గడమల్ల వరలక్ష్మి , ఆకుల శైలజ, మహమ్మద్ అలీ, పలువురు మిత్రులు ఉన్నారు.

## గులాబీ అధినేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆదివారం కలిశారు. హైదరాబాద్‌లోని కెసీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చందర్ తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంటు, మాజీ మంత్రి కెటీఆర్‌ను కూడ కలిసినట్లు చందర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాతోపాటు రామగుండం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, వాటి పరిష్కారానికై పార్టీ పక్షాన చేపడ్తున్న కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల గురించి అధినేతలకు వివరించినట్లు చందర్ తెలిపారు.

## పట్టణాభివృద్ధికి సహకరించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరించాలని,వాకర్ సమస్యలను పరిష్కరిస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం వాకర్స్‌తో కలిసి మార్నింగ్ వాకింగ్ చేశారు. పలు సమస్యలను (వాకింగ్ ట్రక్) వాకార్స్ సభ్యులు వారి దృష్టికి తేగా తొందరలోనే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటాననిఅన్నారు. వాకర్స్ మరియు వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్గడ్డం రమేష్ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు . ఫీల్డ్ అసిస్టెంట్ తల్లి గడ్డం రాజేశ్వరి మృతి చెందగా ఆదివారం చిన్నాపూర్ లోని రమేష్ ఇంటికి వెళ్లి రాజేశ్వరికి నివాళులార్పించారు.జగిత్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షులు బోయిన్ పెల్లి శ్రీధర్ రావు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు గట్టు గంగయ్య, కాసర్ల భీమయ్య, దమ్మ నర్సింగం, రాజశేఖర్, తదితరులు రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి సంతాపం తెలిపారు.

## భజరంగ్ సేన ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట, కొండగట్టు గ్రామానికి చెందిన బొమ్మకంటి రాజుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు, చేతు విరుగగా ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న భజరంగ్ సేన యూత్ అసోసియేషన్ సమకూర్చిన నగదు 6000 రూపాయలు వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, విష్ణువర్ధన్, మనోజ్, శ్రీధర్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు

## దుకాణ సముదాయాలకు నేడు వేలం పాట



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి నుం చి 5వ తేది నుంచి 13వ తేది వరకు కొన సా గనున్నాయని ఆలయ ఇఒ వేణు పేర్కొ న్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వస తు లు కల్పించడం జరుగుతుందని ఆయన తెలి పారు. వచ్చే నెల 5 నుంచి ప్రారంభం కాను న్న ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పా ట్లు చేస్తున్నామని, ఇందులో భాగంగా భక్తు ల కొరకు లడ్డు ప్రసాదం, కొబ్బరి కాయల విక్రయానికి, అలాగే వాహన పార్కింగ్కు సంబంధించిఈరోజువేలంపాటనునిర్వ హించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గల వారు ఈవేలంపాటలోపాల్గొనాలని ఆయన కోరారు.

## బార్అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ విజయం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతి-నిధి:**పాలిటెక్నిక్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలో బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై జిల్లా బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. బోధన్ జట్టు సమ్మయ్య నాయకత్వంలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోధన్ 20 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి మొత్తం 128 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 11.2 ఓవర్లలోనే 129 పరుగులు చేసి విజయాన్ని మూటగట్టుకుంది. న్యాయవాది సుజిత్ 64 పరుగులు చేసి ఆల్రౌండర్ ప్రతిభ కనబర్చారు. నిజామాబాద్ బార్ క్రికెట్ జట్టు కెప్టెన్ జగన్మోహన్గౌడ్ స్ఫూర్తిదాయకమైన ఆటను ప్రదర్శించిన వారికి అభినందనలుతెలిపారు. కార్యక్రమంలో జిల్లా జెడ్పిసునీత కుంచాల, జగన్మోహన్గౌడ్, రాజేందర్రెడ్డి, సురేష్, విఘ్నేష్, సుజిత్, ఉదయ్కృష్ణ, దీపక్, హమీమ్, ప్రమోద్, వెంకటేశ్వర్, ప్రకాష్, నాయక్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం / మాక్లూర్ :** ఆలూరు మండలంలోని రాంచంద్రపల్లి గ్రామంలో ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీని వీడిన 72 మంది నాయకులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు. అనంతరం రాంచంద్రపల్లి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ 60 వేల చెక్కును గ్రామస్తుడికి అందజేశారు. ఈ సందర్భంగా వినయ్రెడ్డికి కురుమ కులస్తులు శాలువా గొర్రెపిల్లతో సత్కరించారు. అనంతరం వినయ్రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు నమ్మకస్తులు ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తులని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతు రాజ్యం రేవంత్రెడ్డి తోనే సాధ్యమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వారన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మాక్లూర్ సొసైటీ ఛైర్మన్ అశోక్, ఆలూరు, మండలం ప్రెసిడెంట్ ముక్కెర విజయ్, రవి ప్రకాష్, రాంచంద్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సక్కి ప్రభుకర్, మాజీ సర్పంచ్ గంగారాం, మాజీ ఉపసర్పంచ్ భూపతి, గుత్ప సర్పంచ్ చిన్నయ్య, శశి, సుదర్శన్, సాయన్న, రాకేష్, హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలకు ప్రజలు అందుబాటులో ఉండాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న నాలుగు కొత్త పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని 27 గ్రామ పంచాయతీల లో ఈనెల 21 నుండి 24 వరకు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డుల .కొరకు గ్రామ సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపిడిఒ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రజా పాలనలో రైతు భరోసా ,ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల సమగ్ర కుటుంబ సర్వేలో హౌస్ టు హౌస్ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెలిపారు వారి ఎంపికకు సంబంధించి ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ పంచాయితీలలో రెవెన్యూ ,అగ్రికల్చర్ ,పంచాయతీరాజ్ అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపిడిఒ రామ్ రెడ్డి తెలిపారు .

గ్రామ సభలు జరిగే తేదీలలో మండల ంలోని అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలకు హాజరై ల బ్ధిదారుల ఎంపికకు సహకరించాలని కోరారు .గ్రామసభ లు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు ,రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం /గొల్లపల్లి :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన భీమ నరసయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నారు .వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు అవారి చందు ఆదివారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆవారి చందు మాట్లాడుతూ చిన్న సహాయమే అయినప్పటికీ పేషెంట్ కి ఎంతోకొంత వైద్యశాల ఖర్చులకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఇవ్వడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఆవారి చందు ,గ్రామ యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కోరుట్ల:** ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో రూపోందించిన నూతన క్యాలెండర్ను ఆదివారం రోజున కోరుట్ల పట్టణంలోని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రజలందరికి మంచి జరుగాలని అదేవిధంగా పార్టీ బలోపేతానికి తాన వంతుగా కృషి చేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మహ్మద్ అఖిల్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అక్రం, కోరుట ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజీద్, సహాయ కార్యదర్శి రహీం, ఎంఐఎం యూత్ ఐకాన్ పట్టణ అధ్యక్షులు హాఫీజ్ కురేషి, అబ్దుల్ కలీం, కె.సురేష్, సీనియర్ నాయకుడు చాంద్, యూనస్, ముజాహిద్, నిజాం, ఫయాజ్, మెయిన్ ఉద్దీన్, హాజీ, ఎండి పల్మాన్, సమీర్, ఉమైర్, వసీం, సమీర్, షకీల్, హస్సం తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఎల్లారెడ్డిపేట మండల స్పోర్ట్స్ క్లబ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతులను అందించారు.టోర్నమెంట్ లో గెలిచిన వివి ధ టీంలకు సిఐ శ్రీనివాస్గౌడ్,ఎస్ఐరమాకాంత్,సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా వివిధ జ ట్టులలో గెలుపొందిన విజేతలకు షీల్డ్స్ అందచేశారు.చదువుతో పా టు యువకులకు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని తెలిపారు.యువకు లు అన్నిరంగాలలో ఉత్సహంగా రాణించాలని గుండారపు కృష్ణారె డ్డి చెప్పారు. కార్యక్రమంలో యువకులు,గ్రామస్థులు,ప్రతినిధులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సియం రిలీఫ్ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం / సారంగాపూర్ :**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన లబ్దిదారులకు సియం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరూ అయిన చెక్కులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ సియం రిలీఫ్ ఫండ్ నిరు పేదలకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ రామచందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి, సీనియర్ నాయకులు పూర్ణచందర్ రెడ్డి, రాజారెడ్డి, ప్రేమానందం, హరీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/సారంగాపూర్:**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల మాజీ సర్పంచ్ పొంపర్తి లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుమారుడు మహేష్ను, కుటుంబ సభ్యులను జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, నాయకులు తోడెటి శేఖర్ గౌడ్, మరిపెల్లి రాజేశం, మైదం ప్రభాకర్, తోట లక్ష్మ ణ్, తేలు ప్రమోద్, మామిడి రాజు, కొంగరి లింగారెడ్డి, ముదిగం రాజేందర్ తదితరులు ఉన్నారు.

## మహా బిల్వవృక్షాల పెంపకం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :**ప్రసిద్దిగాంచిన శ్రీకనక సోమేశ్వర స్వామి కొండ కింద మహా బిల్వ వృక్షాలైన ఏకబిల్వం బహుబిల్వ ఉసిరి సంపంగి మొక్కలను ఆదివారం నాటారు. ఈ మేరకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ సంఘ పెల్లి సుధాకర్ శర్మ సహకారంతో స్థానిక పురోహితులు బాల్యపెల్లి సుధాకర్ శర్మ తారాదేవిల సహకారంతో 108 మొక్కల పెంపకం శివ స్వాములు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజన్న భక్తులు శివ భక్తులు శివరామకిషన్ భూమారెడ్డి, శివదీక్షా స్వాములు నల్ల రాజ రెడ్డి, రమేష్ రెడ్డి, నగేష్, రమేష్, దివాకర్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం...
# కలిసికట్టుగా కృషి



**ప్రజాపక్షం/కరీంనగర్:**ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆల్ బిసి మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని ప్రత్యక్ష పరోక్ష సహకారంలో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పాటునందించడం విశేషం అన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బిసి మైనార్టీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్, శ్రీకాంత్, సుకురుద్దీన్, శంకర్, మజీద్, మాజిబ్, జ్యోతి రెడ్డి, ఖాజామియా, నాసిరుద్దీన్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## మేరు కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి




**ప్రజాపక్షం/పిట్లం:**మేరు కులస్థులను బీసీ డీ నుండి బీసీ ఏలో చేర్చే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కామారెడ్డి జిల్లా మేరు(చిప్ప) సంఘం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం పిట్లం మండలకేంద్రంలో మేరు సంఘం మండల అధ్యక్షుడు కోవూరి శివ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు మేరు కులస్థులకు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మేరు కులస్థులకు ప్రస్థుతం పూట గడవడమే కష్టంగా మారిందని, జీవనోపాధి కరువై పొట్ట కూటి కొరకు నగరాల బాట పట్టి చాలా మంది వలస వెళ్ళిపోతున్నారని ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రంగి రమేస్, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, పిట్లం మండల ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి ఎన్నావర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆదివారం అనంత శ్రీ విభూషిత్ జగద్గురు రామానందాచార్య శ్రీస్వామి నరేంద్రచార్యాజీ మహారాజ్ వారి సంస్థ ఆధ్వర్యంలో భక్తులతు హైదరాబాద్ నాంపల్లి ప్రభుత్వ వైద్య సిబ్బంది మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు, ప్రజా ప్రతినిదులు, మహిళలు భక్తులు 300లకు పైగా సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రాంరెడ్డి, కుమ్మరి శేఖర్, హనుమ అశోక్, హనుమంత్, అనిత, మనోహర్‌పటేల్, ఉప్పు కిష్టయ్య, శంకర్ మహారాజ్, శేషారావు, సూచిత సాయిలు, అశోక్‌పటేల్, రామాగౌడ్, సుదర్శన్, పడిగెల సుభాష్, శ్రీనివాస్, దత్తు, మల్లేష్, విఠల్, శ్రీనివాస్‌గౌడ్, వైద్యసిబ్బంది శ్రీలత, సురేష్, అంజి, రవికుమార్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి సన్నిధిలో నూతన వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి తెలిపారు. నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఇల్లందకుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. వాసవి క్లబ్ మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్, కోశాధికారి కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిధిగా జెర్సీ నగునూరి శైలజ, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉందా కేదారిలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

## అధికారుల సర్వేతో బిజీ

**ప్రజాపక్షం /నందిపేట్ :**నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లోని అన్ని గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డుల సర్వే అధికారులు బిజీగా ఉన్నారు. ఈ పాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి అయిన కంప్యూటర్ ఫీడింగ్ జరుగుతుంది. రైతుభరోసా సర్వే ఈ రోజుతో పూర్తి అయింది. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పడావు భూములు తనిఖీ చేయడం పూర్తిచేశారు. అయితే చాలా గ్రామాలలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లిస్టులో పేర్లు రాకపోవడంతో నిరుత్సాహం వ్యక్తం చేశారు. కొందరిపేర్లు నాయకులు సూచించనివి రావడం ఆశ్చర్యం కలిగించింది. అయినా గ్రామ కార్యదర్శి వచ్చిన లిస్టులోని పేర్లు సర్వే చేసి చేతులు దులుపుకున్నారు.

## కోరిన కోరికలు తీర్చే కొండపోచమ్మ

### నేటి నుండి జాతర ప్రారంభం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** భక్తుల కోరిన కోర్కెలు తీర్చు కల్పతరువై విలసిల్లుతున్న శ్రీ కొండపోచమ్మ జాతర జనవరి 20న పారంభమై మార్చి 30 వరకు కొనసాగుతుంది. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కొండపోచమ్మ జాతరకు ఆలయ ఈఓ రవికుమార్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో ఆలకరించారు. భక్తుల సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.

ఆలయ చరిత్ర...... కొమురవెల్లి మల్లన్నకు కోటి దండాలు...కొండ పోచమ్మకు ముక్కోటి దండాలు... కరుణించి కాపాడే తల్లి పోచమ్మ శతకోటి దండాలు అంటూ కొండపోచమ్మ దంపతులు ఆప్యాయతలకు ,అనురాగాలకు నిలయమైన శ్రీకొండపోచమ్మ భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నది. సంతానం లేని వారికి సంతానమిచ్చి కోరిన కోరికలు తీర్చే ఆరాధ్యదైవంగా భావించే కొండపోచమ్మ తెలంగాణ ప్రాంతంలో బహుళ ప్రచారం పొందుతున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారికి స్వయనా చెల్లెలుగా చరిత్ర కథనం. అయితే కొన్ని దశబ్ధాల క్రితం కొండపోచమ్మ కుడా కొమురవెల్లిలోనే నివాసం ఉండేదట. అయితే ఒకనోక సందర్భంలో తన సోదరుడు మల్లికార్జునిపై అలిగిన ఆమే తిగుల్‌నర్సాపూర్‌లోని దట్టమైన అడవులలోని నాపరాళ్ల గుట్టలో స్థిరపడింది. ఈ విషయం వెగుల ద్వారా తెలుసుకున్న కొమురవెల్లిమల్లికార్జున స్వామి తన సోదరి కొండపోచమ్మ వద్దకు వచ్చి తిరిగి తన వద్దకు రావాలని కోరాడు. తాను రానని మొండికేయడంతో నీకు ఏమి వరం కావాలో కోరుకొమ్మని మల్లన్న సోదరి పోచమ్మకు చెప్పగా, కొమురవెల్లి వచ్చిన ప్రతి భక్తుడు తన దగ్గరికి వచ్చి తనను దర్శనం చేసుకుంటే పుణ్యం దక్కే విధంగా వరం ఇవ్వమని కోరింది. తన చెల్లిపై ఉన్న మమకారంతో ఆయన ఆ వరం ప్రసాదించాడు. నాటి నేండి నేటి వరకు కొమురవెల్లి వచ్చిన ప్రతి యాత్రికుడు కొండపోచమ్మను దర్శించుకోని వెళ్లుతుంటారు. కాగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరజిల్లుతుంది. మొక్కులు చెల్లించుకునే భక్తులు అమ్మవారికి భోనాలతో డప్పుచప్పుల్లతో అమ్మ వారి సన్నిధికి చేరుకోని నైవేధ్యం సమర్పించుకుంటారు. అలాగే కొందరు తమ కోరికలు తీరేందుకు ఆలయం అవరణలో తొట్టెల్లు, కొబ్బరి కాయలు ముడుపులు కడతారు. తమ కోరికలు తీరగానే అమ్మవారి దర్శనం చేసుకోని వారు కట్టినముడుపులు విప్పి తమ ఇష్ట దైవంగా కోలుచుకుంటారు.

**జాతరలో ప్రత్యేక ఆకర్షణగా పట్నం బొనాలు...**

శ్రీ కొండపోచమ్మ జాతరలో పట్నం వాసులు తీసే బొనాలు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. భోనాలు ముందు పోతరాజుల విన్యాసం, శివసత్తుల పునకాలు, డోలు వాయిధ్యాల నడుమ అమ్మవారికి తాము మొక్కిన మొక్కులు తీర్చుకునేందుకు బారులు తీరుతారు.

**ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు...**

శ్రీ కొండపోచమ్మ జాతర సందర్భంగా ఆలయం వద్ద జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. రేండు రోజుల క్రితం ఎసిపి పురుషోత్తంరెడ్డి ఆలయం సందర్శించి శాంతి బద్రలతలపై సమీక్ష నిర్వహించారు. సమస్యత్మాక ప్రదేశాలలో సిసి కెమోరాలను ఏర్పాటు చేశారు. అలాగే ఆర్డిఒ చంద్రకళ శనివారం అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అదేశించారు. అలాగే ఆలయం వద్ద త్రాగు నీరు,పారిశుద్ధ్యం అమలుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు అతిథిగా ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నర్సాపూర్ : ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే సునీత రెడ్డి క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజమేనని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటమి చెందిన క్రీడాకారులు దిగులు చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల వల్ల ఒకరి మధ్య ఒకరికి స్నేహ భావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు క్రీడాకారులు ఉన్నారు.



## సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

### జడ్‌పి సీఈవో ఎల్లయ్య

ప్రజాపక్షం/అల్లాదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా రేషన్ కార్డుల సర్వేలో భాగంగా మండలంలో చిల్వర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆదివారం జెడ్పి సీఈవో ఆఖస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందే విధంగా సర్వే నిర్వహించాలని ఎలాంటి తప్పులు దొరలకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. హాయ్ నా వెంట ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీ ఓ లింగప్ప తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

ప్రజాపక్షం/పాపన్నపేట:మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 10మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు యాదగిరి, హోంగార్డు మల్లేశం, తదితరులున్నారు.

## స్థానిక ఎన్నికల్లో సంఘటితంగా పని చేయాలి

### బిజెపి ముఖ్య నాయకుల సమావేశం



ప్రజాపక్షం/మనోహరాబాద్: రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం మనోహరాబాద్ మండల భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని సీనియర్ బిజెపి నాయకులు కార్యకర్తలకు పార్టీ విధి విధానాల గురించి వివరిస్తూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయడంతో పాటు, పోటీకి సైతం సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులను సీనియర్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అజయ్ కుమార్, మండల నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్, సింగం శ్రీకాంత్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, బాలకృష్ణ, కుంట మహేష్, మల్లేష్, నర్సింలు, దుర్గేష్, రాజేష్, భూపాల్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, రితేష్, విజయ్, ఏమనాగరాజు, యాదగిరి, శివగౌడ్, మురళి యాదవ్, పవన్ దాస్, అభిలాష్, ప్రవీణ్, నాగరాజు, మండలంలోని అన్ని గ్రామాలు క్షేత్ర స్థాయి కార్యకర్తలు, బీజేపీ మండల మోర్చల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎఎంసి చైర్మన్ జన్మదిన వేడుకలు..



ప్రజాపక్షం/బెజ్జంకి:మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పులి కృష్ణ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవరణం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అదే విధంగా గాగిళ్ళాపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మది వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోచయ్య,శ్రీనివాస్ రెడ్డి,నర్సయ్య,వినయ్,మల్లికార్జున్,మాధవరావు,సాజిద్,రాజు,శంకర్,శ్రీనివాస్, సంతోష్,రవిందర్ రెడ్డి,పర్శరామ్, సాగర్, సంతు, శ్రావణ్,చందు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ... త్యాగం ప్రేమ, సేవాభావం అలవర్చుకోవాలి

### డాక్టర్ హరినాథ శర్మ



ప్రజాపక్షం/గజ్వేల్: సేవ, త్యాగం, ప్రేమ అనే గుణాలే దైవానికి మనిషిని చేరువ చేస్తాయని విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెప్పెల హరినాథశర్మ పేర్కొన్నారు. ఆదివారం మర్పడగ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో తూర్పు గోదావరి జిల్లా విజయదుర్గా పీఠాధిపతులు వెదురుపాక గాడ్ 89వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనబాహుళ్యంలో ధార్మిక భావ వికాసానికి వెదురుపాక గాడ్ బోధనలు దారి చూపిస్తాయని అన్నారు. తరతమ బేధం లేకుండా మానవులందరూ ఒకే కుటుంబం అన్న భావనతో జీవించాలన్నదే వెదురుపాక గాడ్ ఆశయమని తెలిపారు. అవధాన రంగంలోనూ, పద్య కవితా మాధ్యమం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న అవుసుల భాను ప్రకాష్ కు విజయదుర్గా ధార్మిక పురస్కారం అందించినట్లు స్పష్టం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవయిత్రి మంచినీళ్ళ సరస్వతీ రామశర్మ మాట్లాడుతూ, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మర్పడగ విజయదుర్గ భాసిస్తోందని, క్షేత్రాన్ని సందర్శించే భక్తులు పొందే అలౌకిక ఆనందమే క్షేత్ర పవిత్రతకు తార్కాణమని తెలిపారు. పురస్కార గ్రహీత అవుసుల భానుప్రకాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో లభించిన పురస్కారం వల్ల బాధ్యత ద్విగుణీకృత మైందని, సమాజ నిర్మాణంలో కవులు, రచయితలది బాధ్యతాయుతమైన పాత్ర అన్న స్పృహతో రచనలు చేయాలని అన్నారు. ఈ సభ సందర్భంగా డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన శిశు వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు రెండు వందల మంది పసిపిల్లలకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎంపిక చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత బాలా రాజేశం, సురేందర్ రెడ్డి, గట్టు విఠల్, మర్యాల రవీందర్, నరసింహ రెడ్డి జిల్లా సతీష్ కుమార్, కొత్త కృష్ణ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో‘ శ్రీవిద్యా స్కూల్’ ప్రభంజనం



ప్రజాపక్షం/పాపన్నపేట: ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్నపేట శ్రీ విద్యా విద్యార్థినిలు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మూడు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా కందిలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో కొత్వాల్ హైస్కూల్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 32 స్కూల్స్ కు చెందిన 440 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన శ్రీ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ స్థాయి లో షిజా తనాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ స్థాయి పరీక్షలో ఆఫ్షా ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి మూడు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించినట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాక్ లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీలలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అనురాధ, దుర్గ, స్రవంతి, ఇందిరా, శ్వేత లు ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

## చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటాలి




ప్రజాపక్షం/గజ్వేల్: చదువులతో పాటు ఆటల్లోనూ ప్రతిభ చాటాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. అహ్మదీపూర్ లో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో వారు పాల్గొన్నారు.ఫైనల్ మ్యాచ్ వెంకట్రావుపేట కుకునూర్ పల్లి జట్ల మధ్య జరగగా,విన్నర్ గా వెంకట్రావుపేట, రన్నర్ గా నిలిచిన కుకునూర్ పల్లి జట్ల కెప్టెన్ లు లింగంపేట శివకోటి, అఖిల్ పాషా లకు ట్రోఫీ తో పాటు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు రవి, నాగరాజు, రాజ్ కుమార్, కరుణాకర్, డప్పు ప్రశాంత్, పోతరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలన



ప్రజాపక్షం/కౌడిపల్లి : ఆదివారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కౌడిపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు భరోసా రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు పథకాల లబ్ధిదారులు ఈ ప్రక్రియ ద్వారా తమకు అందే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం అధికారులు పాల్గొన్నారు.

## యువజన భవన నిర్మాణంలో నాణ్యత లోపం



ప్రజాపక్షం/మనోహరాబాద్: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని గత ప్రభుత్వంలో సుమారు 2 సంవత్సరాల క్రితం గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి యువకుల కోసం యువజన భవనము నిర్మిం చారు. నిర్మించి 2 సంవత్సరాలు పూర్తి అవ్వకముందే నాణ్యత లోపం వల్ల శనివారం అర్ధరాత్రి భవనము స్లాబ్ కూలిపోయినట్లు నేచర్ ఐకాన్ యువకులు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజాన్ గౌడ్ మాట్లాడుతూ, భవనము స్లాబ్ కూలిన సంఘటనలో విద్యార్థులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భవనము మరమ్మత్తులు చేయించి నాసిరకమైన వస్తువులును వినియోగించి భవనము నిర్మించిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్య క్రమంలో నేచర్ ఐకాన్ యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.